01ATP27F_01ATP27F.qxd 27-08-2023 PM 10:49 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 28 ఆగస్టు 2023 పేజీలు : 04

# గ్రామీణ బాలికల అథ్లెటిక్స్ నిర్వహించాలి

**- వైఫల్యాలే విజయానికి సోపానాలు - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**

ఆటల పోటీలను జెండావందనంతో ప్రారంభిస్తున్న కలెక్టర్, ఆర్డీటి మహిళా సాధికారిక డైరెక్టర్ విశాలఫెర్రర్

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 27 ప్రభాతవార్త

ఆరోగ్యకరమైన వాతావరణంలో గ్రామీణ బాలికల అథ్లెటిక్స్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. ఆదివారం రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ స్పోర్ట్స్ ఫర్ డెవలప్‌మెంట్ సెక్టార్ ద్వారా నిర్వహిస్తున్న గ్రామీణ బాలికల అథ్లెటిక్స్-2023 పోటీల కేంద్రస్థాయి పోటీలు అనంతపురం క్రీడా గ్రామంలో ప్రారంభించారు. ముందుగా మార్చ్‌ఫాస్ట్, టార్చ్‌రన్‌తో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ముఖ్యఅతిథిగా హాజరుకాగా ఆర్డీటి మహిళా సాధికారత డైరెక్టర్ విశాలఫెర్రర్, స్పోర్ట్స్ ఎంపవర్మెంట్ డైరెక్టర్ సాయికృష్ణ పుల్లూరు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ బాలికల అథ్లెటిక్స్ నిర్వహించడం ఎంతో మంచి పరిణామమన్నారు. విద్య, ఆరోగ్యం, హౌసింగ్, గ్రామీణుల్లో నైపుణ్యాలను వెలికి తీయడం లాంటి అనేక రకాల మంచి కార్యక్రమాలను ఆర్డీటి చేపడుతోందని, ఎన్నో రకాల సేవలు చేస్తోందన్నారు. గ్రామీణ బాలికల అథ్లెటిక్స్ పోటీల్లో వివిధ స్థాయిల్లో 3 వేల మంది వరకు బాలికలు పోటీ చేయడం జరిగిందని, అక్కడ గెలిచిన 350 మందిని జిల్లా స్థాయి పోటీలకు తీసుకరావడం జరిగిందన్నారు. వారికి మంచి సదుపాయాలను కల్పించారన్నారు. గ్రామీణ బాలికల అథ్లెటిక్స్ పోటీలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. బాలికల పోటీలను ప్రోత్సహించడం గొప్ప విషయమన్నారు. వైఫల్యాలే ఎప్పుడూ విజయానికి సోపానాలు అన్నారు. బాలికలు భవిష్యత్తులో మరింత ఎత్తుకు ఎదగాలని, వారు ఎంచుకున్న రంగంలో విజయం సాధించాలని కోరారు. ఆగస్టు 27 నుండి 29 వరకు మూడు రోజుల పాటు క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా ఆర్డీటి మహిళా సాధికారత డైరెక్టర్ విశాలఫెర్రర్ మాట్లాడుతూ ఆడపిల్లలు క్రీడల్లో పాల్గొనడాన్ని ప్రోత్సహించడానికి గ్రామీణ బాలికల అథ్లెటిక్స్ నిర్వహిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు, పాఠశాలలు ఆడపిల్లలను క్రీడల్లో పోటీపడేలా ప్రోత్సహించడం మనం చూస్తున్నామని, ఇప్పటికే క్రీడల్లో ఆడపిల్లలు గొప్పగా రాణించడం మనం చూశామని, మరింత మంది బాలికలలు క్రీడల్లో రాణించడం చూడాలని తాము ఆశిస్తున్నామన్నారు. 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్ల పరుగు, 4100 రిలే పరుగు, లాంగ్‌జంప్, షాట్‌పుట్ వంటి 6 విభాగాల్లో 38 ప్రాంతాల నుండి 350 మంది బాలికలు కేంద్ర స్థాయి పోటీల్లో పాల్గొంటున్నారు. మొదటి రోజు హిట్స్ విజేతలు ఆగస్టు 28, 29 తేదీల్లో జరిగే సెమీఫైనల్ మరియు ఫైనల్స్‌లో పోటీ పడేందుకు ఒక వేదికను అందించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటి సిబ్బంది, బాలికలు, పాల్గొన్నారు.

ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న కలెక్టర్, విశాలఫెర్రర్

## 261 మందికి ఇళ్లు మంజూరుచేస్తే..

# ఒకే ఒక్క ఇంటి నిర్మాణం పూర్తి..!

హోతూరు రోడ్డులోని జగనన్న లేఅవుట్‌లో నిర్మాణం పూర్తి చేసుకున్న ఒకే ఒక్క ఇళ్లు

**-అనువుగానిచోట చాబాల, హోతూరు లేఅవుట్లలో 269 మందికి పట్టాలు**
**-రెండున్నరేళ్ళు గడిచిపోతున్నా ఇంటి నిర్మాణాల్లో కానరాని పురోగతి**
**-పునాధులు, బేస్ మట్టాలు వేసుకోవడానికే అష్టకష్టాలు పడుతున్న లబ్దిదారులు**

బేస్ మట్టాలకే పరిమితమైన గృహ నిర్మాణాలు

ఉరవకొండ, ఆగస్టు 27 ప్రభాతవార్త

పాలకులు ముందు చూపులేకుండా వ్యవహరించడం గృహ లబ్దిదారులకు శాపంగా పరిణమించింది. పట్టణానికి దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలో అనువుగానిచోట వంకలు పారే నల్లరేగడి భూముల్లో ఇంటిపట్టాలిచ్చిన కారణంగా ఇళ్ల నిర్మాణాలు జరుగడంలేదు. చాబాల, హోతూరు జగనన్న లేవుట్లలో 269మందికి పేదలకు పట్టాలిచ్చి 261 ఇళ్లు మంజూరు చేసి దాదాపు రెండున్నరేళ్ళు గడిచిపోతుండగా ఇప్పటివరకు ఒకే ఒక్క ఇంటి నిర్మాణం పూర్తి కావడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. వర్షం వస్తే పట్టాలిచ్చిన భూమిలో వంకలుపారి నీరు నిలిచిపోతుందని ప్రభుత్వం ఇచ్చే డబ్బుతో ఇక్కడ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోలేమని లబ్దిదారులు వాపోతున్నారు. తమకు మరొక చోట పట్టాలిచ్చివుంటే ఈపాటికి ఇళ్లు నిర్మించుకొని గృహప్రవేశాలు కూడా చేసేవారమని అంటున్నారు.

**వివరాల్లోకి వెళితే...**

రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం కింద ఉరవకొండ పట్టణ పరిధిలో 6 ప్రధాన లేఅవుట్లను ఏర్పాటుచేసి అందులో 2,872 మందికి ఇంటి పట్టాలిచ్చి 2,351 మందికి పక్కా ఇళ్లు మంజూరు చేసింది. ఇందులో పట్టణానికి దాదాపు 2 కిలోమీటర్ల దూరంలో స్మశానానికి సమీపంలోని చాబాల లేఅవుట్ సర్వే నంబర్ 278, 280లో 5.30 ఎకరాల భూమిలో 220 ప్లాట్లువేసి 170 మందికి పట్టాలిచ్చి 162 మందికి పక్కా ఇళ్లు మంజూరు చేశారు. హోతూరు లేఅవుట్ సర్వే నంబర్ 279లోని 3 ఎకరాల భూమిలో 121 ప్లాట్లు వేసి 99 మందికి పట్టాలిచ్చి 99 పక్కా ఇళ్లు మంజూరు చేశారు. అయితే రెండు లేఅవుట్లు కలిపి ఇప్పటి వరకు కేవలం 54 ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభంకాగా ఇటీవలే ఒకే ఒక్క ఇంటి నిర్మాణం పూర్తి అయింది. మిగిలిన నిర్మాణాలు పునాదులు, బేస్‌మట్టాలకే పరిమితమయ్యాయి. స్మశానానికి సమీపంలో ఎక్కడో విసిరేసినట్టు ఉండే ప్రాంతంలో పట్టాలిస్తే ఇళ్లు ఎలా కట్టుకుంటామని లబ్దిదారులు వాపోతున్నారు. పునాదులు వేసుకోవడానికి గుంతలు తీస్తే చిన్నపాటి వర్షానికే అందులో నీరు నిలిచిపోయి ఆ ప్రాంతంలో అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితులు నెలకొంటాయని పట్టాలిచ్చిన ప్రాంతం నివాస యోగ్యంగా లేదని లబ్దిదారులు వాపోతున్నారు. మా పట్టాలు రద్దుచేసి ఇతర చోట ఇస్తే ఇళ్లు నిర్మించుకుంటామని కోరుతున్నారు. కాగా ఇళ్ల నిర్మాణాలు పునాదులు, బేస్ మాట్టానికే పరిమితమై కేవలం ఒకే ఒక్క ఇంటి నిర్మాణం మాత్రమే పూర్తి అయిన ఫలితంగా ఆయా లేఅవుట్లలో కనీస మౌళిక సదుపాయాల కల్పనకు కూడా ఆయా శాఖల అధికారులు చొరవ చూపడం లేదని చెప్పాలి. విద్యుత్, తాగునీరు, రోడ్ల సదుపాయం సైతం నామమాత్రంగానే ఉందని చెప్పవచ్చు. ప్రభుత్వం ఎకరం 25 నుంచి 30 లక్షల రూపాయలు పెట్టి ఇంటి నిర్మాణాలకు అనువుగాని భూములను కొందని ఇక్కడ ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్నా ఇళ్లు కుంగిపోతాయని ఈ ప్రాంతం పదుల సంవత్సరాలు గడిచినా అభివృద్ధి అయ్యే అవకాశాలు లేవని అంటున్నారు.

**ఏఈఈ ఏమన్నారంటే..**

ఈ విషయమై 'ప్రభాతవార్త' ఉరవకొండ గృహనిర్మాణశాఖ ఏఈఈ గోపీనాయక్‌ను వివరణ కోరగా ఆయన మాట్లాడారు. ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి స్వయం సహాయక సంఘాల్లోని లబ్దిదారులైన సభ్యులకు 30వేల రూపాయల చొప్పున రుణాలు, గృహ నిర్మాణశాఖ ద్వారా బేస్ మట్టాలకు అడ్వాన్సులు ఇప్పించడం కూడా జరిగిందన్నారు. అయితే కేవల్లం 54 మంది లబ్దిదారులు మాత్రమే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించుకోగా అవి పునాధులు, బేస్‌మట్టం స్థాయిల్లో ఉన్నాయని ఒక ఇంటి నిర్మాణం పూర్తి అయిందన్నారు. లేఅవుట్లు పట్టణానికి దూరంగా ఉన్నాయని లబ్దిదారులు ఇంటి నిర్మాణాలకు ఆసక్తి చూపడం లేదన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కోసం నిర్మించిన కట్ట సైతం నెర్రలు చీలిన దృశ్యం

# కేరళీయుల సాంస్కృతిక వారసత్వమే ఓనం

**-గోవా గవర్నర్ పి.ఎస్.శ్రీధరన్ పిళ్లై**

గవర్నర్‌కు స్వాగతం పలుకుతున్న శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్

శ్రీసత్యసాయి జిల్లా, ఆగస్టు 27, ప్రభాతవార్త ప్రతినిధి:

కేరళీయుల ఘనమైన సంస్కృతికి వారసత్వ పండుగ 10 రోజుల పాటు సాగే ఓనం వేడుకలని గోవాగవర్నర్ పి.ఎస్.శ్రీధరన్‌పిళ్లై పేర్కొన్నారు. ఆదివారం పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో నిర్వహించిన ఓనం వేడుకల్లో గోవా గవర్నర్ పి.ఎస్.శ్రీధరన్ పిళ్లై, ఆయన సతీమణి రీతా శ్రీధరన్‌తో పాటు శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో గవర్నర్ మాట్లాడుతూ, సేవ అనే రెండు అక్షరాలలోనే అనంతమైన శక్తి ఇమిడి ఉందని, భగవాన్ సత్యసాయి బాబా సేవలు విశ్వవ్యాప్తంగా అమలౌతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరినీ ప్రేమించాలి, సమాజంలో గౌరవంగా బ్రతకాలని తెలిపారు. మళయాళీల కాలగణనలో మొదనెల అయిన ఓనం ప్రతియేటా ఆగస్టు, సెప్టెంబర్ నెలల మధ్య వస్తుందని, ఇది కేరళ వరికోత పండుగ అని, వర్షపు పువ్వుల పండుగ, పాతలము నుండి మావిళ్ళ రాజు యొక్క వార్షిక ఆగమనాన్ని పురస్కరించుకొని ఈ వేడుకలను నిర్వహించుకుంటారని తెలియజేశారు. అనంతరం గవర్నర్ సత్యసాయి బాబా మహా సమాధిని దర్శించుకున్నారు.

బాబా మహా సమాధి వద్ద పుష్ప గుచ్ఛం ఉంచుతున్న గవర్నర్ శ్రీధరన్ పిళ్లై

# రాష్ట్రాన్ని దోచుకోవడమే జగన్‌రెడ్డి ఉద్దేశ్యం

**- ప్రత్యేక హోదా ఎక్కడ..?**
**- రైతన్నలకు గిట్టుబాటు ధర ఎక్కడ..**
**- నిరుద్యోగులకు ఉద్యోగాలు ఎక్కడ**
**- అడుగడుగునా నారా రావాలనే..**
**- బాబు గ్యారెంటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమంలో పిజెఆర్‌కి బ్రహ్మరథం**

గ్యారెంటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమంలో పెరుమాళ్ల జీవానందరెడ్డి

అనంతపురం, ఆగస్టు 27 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రాన్ని దోచుకోవడమే జగన్‌రెడ్డి ఉద్దేశ్యం అని అడుగడుగునా నారా రావాలని ప్రజలు కోరుతున్నారని పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. గుంతకల్ మండలం కొంగనపల్లి గ్రామం నందుబాబు గ్యారెంటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి విచ్చేసిన జీవానందరెడ్డికి బ్రహ్మరథం పట్టారు. శాలువా పూలమాలలు హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం జీవానందరెడ్డి ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం పార్టీ ఇస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్రాన్ని దోచుకోవడంలో జగన్‌రెడ్డి ఉ న్నారని అదే బాటలో వారి నాయకులు కూడా ఉన్నారని భూ కబ్జాలు ఇసుక మాఫీయా లిక్కర్ మాఫియా ఈ నాలుగు సంవత్సరాలలో ఎక్కువ అయ్యా యన్నారు. మహిళలపై అత్యాచారాలు రోజుకు పెరుగుతున్నాయన్నారు. డీజిల్, పెట్రోల్, నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటు తున్నాయన్నారు. రైతుల పార్టీ అని చెప్పు కుంటున్నా వైసీపీ ప్రభుత్వం కరెంటు కోతలతో రైతుల నడ్డి విరుస్తున్నారన్నారు. రైతన్నలకు గిట్టుబాటు ధరల పట్టిక ఏర్పాటు ఇస్తామని ఇంత వరకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించలేదన్నారు. స్థానిక ప్రజలు తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని, రేషన్ బియ్యంఎప్పుడు వేస్తారో ఎవరికీ తెలియదని, విద్యుత్ స్తంభాలు లేక విద్యుత్తు లేక చీకట్లో మగ్గుతున్నామని వాపోయారు. గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తామని పిజెఆర్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పిజెఆర్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనేక వ్యాధులకు నెలవు కోనో కార్పస్ చెట్లు..!

**-పక్షులు వాలవు..పశువులు సైతం తినని విషం చిమ్మె చెట్లు -రోడ్ల డివైడర్లలో ఎక్కడ చూసినా దర్శనమిస్తున్న వైనం**
**-చెట్లవల్ల శ్వాసకోశ, అలర్జీ, ఆస్తమా లాంటి అనేక రోగాలు -ప్రమాదమని నిపుణులు హెచ్చరిస్తున్నా పట్టించుకోని పాలకులు**

ఉరవకొండలో ప్రధాన రోడ్డు డివైడర్‌లో ఏపుగా పెరిగిన కోనో కార్పస్ చెట్లు

ఉరవకొండ, ఆగస్టు 27 ప్రభాతవార్త

రోడ్ల డివైడర్లలో ఏపుగా పెరిగి అందంగా, పచ్చగా కనిపించే కోకో కార్పస్ చెట్లు మానవులకు ప్రాంతకంగా పరిణమిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రధానంగా పట్టణాల్లో వేగంగా విస్తరిస్తున్న ఈ చెట్లపై పక్షులు కూడా వాలవని, వీటిని పశువులు సైతం ముట్టవని అంటున్నారు. విదేశాల నుండి దిగుమతి చేసుకున్న ఈ చెట్లవల్ల జీవవైవిధ్యానికి ఎలాంటి ఉపయోగం కూడా ఉండదని పైగా మనుషులు ఎన్నో దుష్పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తోందని చెబుతున్నారు. వివరాల్లోకి వెళితే...

రోడ్ల విస్తరణ ఎక్కడ జరిగినా డివైడర్ల మధ్యలో విషం చిమ్మె ఈ చెట్లను పెంచడం ఇటీవలి కాలంలో అధికమైంది. ఈ చెట్లు తక్కువ సమయంలోనే ఏపుగా పెరుగుతాయని వీటి వేర్లు లోతుగా పాతుకుపోయి తాగునీటి పైప్‌లైన్లు, కేబుల్ కనెక్షన్లను సైతం దెబ్బతీస్తాయని చెబుతున్నారు. ఈ చెట్లను తాకినా, వాసన చూసినా అలర్జీ ఏర్పడి చర్మంపై దద్దర్లు వస్తాయని, ఉపిరితిత్తులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని అంటున్నారు. ఈ చెట్ల పుష్పాల నుండి వచ్చే పొప్పిడి రేణువులవల్ల ఆస్తమా, శ్వాసకోశ వ్యాధులకు గురి కావాల్సి ఉంటుందని పరిశీలకులు చెబుతున్నారు. ఆందాన్ని చూసుకుంటే అనారోగ్యాలకు గురి కావాల్సిన ప్రాణాంతక చెట్లను తొలగించి వాటి స్థానంలో ఇతర చెట్లను పెంచాలని వారు సూచిస్తున్నారు. ఉరవకొండ పట్టణంలోని స్థానిక స్థానిక కేకే పెట్రోల్ బంకు మోదలు గుంతకల్లు రోడ్డు మార్కెట్ యార్డు వరకు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మోదలు రాయంపల్లి క్రాస్ వరకు ప్రధాన రోడ్ల డివైడర్లలో ఈ కోనో కార్పస్ మొక్కలు వందల సంఖ్యలో ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికైనా పాలకులు, అధికారులు ఈ చెట్ల గూర్చి వాస్తవాలు తెలుసుకొని వాటిని తొలగించి వాటి స్థానంలో దేశీయంగా లభ్యమయ్యే అందాన్ని, ఆనందాన్ని ఆహ్లాదాన్ని పంచే చెట్లను పెంచాల్సి ఉంది.

# వర్షాకాలంలో కూడా ఈ విద్యుత్ కోతలు ఏంటి

**- అసలే వర్షాభావంతో రైతులు ఖరీఫ్ పంటలకు దూరమయ్యారు**
**- బోర్ల కింద సాగు చేసుకుంటున్న పంటలకు విద్యుత్ అందడం లేదు**
**- ఎక్కడికక్కడ రైతులు ఆందోళనలు చేస్తున్నా.. ప్రభుత్వానికి చీమకట్టినట్టు కూడా లేదు- మాజీ మంత్రి పరిటాల సునీత**

అనంతపురం, ఆగస్టు 27 ప్రభాతవార్త బ్యూరో

సీఎం జగన్ చేతకాని పాలన వలన వర్షాకాలంలో కూడా రాష్ట్రంలో వ్యవసాయానికి విద్యుత్ కోతలు తప్పడం లేదని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురంలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ.. గత కొన్ని రోజులు వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ అందక పంటలు ఎక్కడికక్కడ ఎండిపోతున్నాయన్నారు. సాధారణంగా జులై, ఆగస్టు మాసాల్లో వర్షాలు బాగా కురుస్తాయని కానీ ఈ సారి వర్షం అన్నదే కని పిం చకుండా పోయిందన్నారు. దీనికి తోడు ఎండలు కూడా ఎక్కువగా ఉన్నాయని, ఫలితంగా బోర్లు బావులు కింద సాగు చేసినటువంటి పంటలు ఎండిపో తున్నాయన్నారు. లక్షలకు లక్షలు పెట్టుబడులు పెట్టి రైతులు పంటలు సాగు చేశారని సునీత అన్నారు. ప్రభుత్వం తొమ్మిది గంటల విద్యుత్ ఇస్తున్నామని చెబుతున్నప్పటికీ వాస్తవ పరిస్థితిలో ఎక్కడా కనీసం 7 గంటలు కూడా సక్రమంగా విద్యుత్ అందడం లేదన్నారు. దీని ప్రభావంగా లక్షలు పోసి సాగు చేస్తున్న పంటలను రైతులు కోల్పోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వ్యవసాయానికి 9 గంటల నిరంతరాయ విద్యుత్ అందజేయాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాలసునీత

02ATP27.qxd:02ATP27.qxd 01/01/01 6:23 AM Page 1



## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బంగారు మల్లారెడ్డి

బంగారు మల్లారెడ్డి

శెట్టూరు, ఆగస్టు 27 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తిరుమల తిరుపతి పవిత్రతను ఏదో విధంగా దెబ్బతీస్తోంది ఈ రాష్ట్రప్రభుత్వం. ఇప్పుడు ఏకంగా టిటిడి బోర్డు సభ్యుల్లో పలు కేసుల్లోనింధితులుగా ఉన్నవారిని సభ్యులుగా చేర్చింది. దేవదేవుని సన్నిధిలో ధర్మ కార్యక్రమాల అమలు, పర్యవేక్షణకు ఉద్దేశించిన తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డును రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చిందన్నారు. హిందూధర్మ, పరిరక్షకులు, ధార్మిక వేత్తలు ఎంతో మంది ఉండగా వారందరినీ కాదని నింధితులను బోర్డు మెంబర్లుగా చేయడం టిటిడి ప్రతిష్టను దిగజార్చడమే. హిందువుల పుణ్యస్థలమైన ఏడుకొండల వెంకన్న సన్నిధిలో ఇప్పటికే వైసీపీ ఎన్నో అపచారాలకు పాల్పడిది. భక్తుల సౌకర్యాలు, రక్షణ వంటి వాటిని గాలికొదిలేసింది. ఫలితంగా ఈ మధ్యనే నడకదారిలో ఒక చిన్నారి క్రూర మృగానికి బలైంది. మరొకచిన్నారి తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకుంది. ఘాట్‌రోడ్‌లో ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. ఇవన్నీ సీఎం జగన్ తీసుకుంటున్న అధర్మ నిర్ణయాల ఫలితమే అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బంగారు మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## జన విజ్ఞాన వేదిక కొత్త కమిటీ ఎన్నిక

- రాయదుర్గం నూతన అధ్యక్షుడు ఎం.జి.వీరన్న

రాయదుర్గం,ఆగస్టు 27,ప్రభాతవార్త:

నియోజకవర్గం జన విజ్ఞాన వేదిక నూతన అధ్యక్షుడిగా ఎం.జి.వీరన్నను ఎన్నుకున్నట్లు ఆ కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ఖాన్ ప్రకటనలో పేర్కొన్నారు.గౌరవ అధ్యక్షులు జి.సత్యనారాయణ,పి.అయూబ్ ఖాన్,అధ్యక్షుడు ఎం.జి. వీరన్న,కార్యదర్శి సి.జగదీష్,ఉపాధ్యక్షుడు జి.పరమేష్,జాయింట్ సెక్రెటరీ కె.సిద్దప్ప,యూత్ కన్వీనర్ కె.రాఘవేంద్ర,సోషియల్ మీడియా ఇంచార్జ్ కె.మారెన్న,గుమ్మగట్ట శాఖ అధ్యక్షుడు రాజేష్‌ను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

## పలు వివాహాలకు హాజరైన బండి క్రిష్టప్ప

శుభకార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

రాయదుర్గం,ఆగస్టు 27,ప్రభాతవార్త:

నియోజకవర్గ వాల్మికీ సంక్షేమ సేవాసమితి అధ్యక్షుడు నాయకులు బండి క్రిష్టప్ప ఆదివారం పలు వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.అనంతరం గుంతకల్లు పట్టణంలో గుమ్మనూరు వారి నూతన గృహప్రవేశం,సత్యనారాయణ స్వామి పూజలో పాల్గొన్నారు.బోయ యశోధ,పాడ్ కానిస్టేబుల్ ఓబులపతి దంపతులకు శుభాభినందనలు తెలిపారు.ఆ సేవా సమితి ఎన్.టి.సిద్దప్ప,మీడియా సలహాదారు తలారి మల్లయ్య,బోయపాటి ప్రకాష్,మిత్రులు న్యాయవాది రఘు నాయక్ తదతరులు పాల్గొన్నారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్‌గా వెంకటరమణ బాబు

వెంకటరమణ బాబు

రాయదుర్గం,ఆగస్టు 27,ప్రభాతవార్త:

అమ్ ఆద్మీ పార్టీ రాయదుర్గం నియోజకవర్గ కన్వీనర్ బి.వెంకటరమణ బాబును ఆ పార్టీ అనంతపురం జిల్లా కన్వీనర్ రమేష్ నాయుడు ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర జిల్లా అధ్యక్షులకు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని బలోపేతం చేసేందుకు శక్తివంతం లేకుండా కృషి చేస్తానన్నారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన హనుమంతరాయ చౌదరి

నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న ఉన్నం కుటుంబ సభ్యులు

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 27 ప్రభాతవార్త

మున్సిపాలటీ కేంద్రంలో గుండ్లప్ప దొడ్డికి చెందిన రాఘవేంద్ర కుమారుడు యశ్వంత్ వెడ్స్ నందిని వివాహానికి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, సతీమణి ఉన్నం లక్ష్మిదేవి కోడలు ఉన్నం వరలక్ష్మి పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. దేవాదులకొండ గ్రామానికి చెందిన మాజీ జన్మభూమి కమిటీ సభ్యులు చంద్రప్ప కుమారుడు ప్రవీణ్ వెడ్స్ దివ్యశ్రీ వివాహానికి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, సతీమణి ఉన్నం లక్ష్మిదేవి కోడలు ఉన్నం వరలక్ష్మి పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం మండలం పార్టీ అధ్యక్షులు గోళ్ల వెంకటేషులు, అక్కమ్మ గార్ల మాజీ ఆలయ కమిటీ చైర్మన్ గొర్ల గోవిందప్ప, గొర్ల వెంకటేషులు, మాజీ సర్పంచు గాజుల రాములు, మాజీ జడ్పిటిసి కొల్లాపురప్ప, మల్లిపల్లి నారాయణ, మాజీ కౌన్సిలర్ తిమ్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, అనంతపురం పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి రామ్మూర్తినాయుడు, మాజీ డీలర్ మారుతి పాల్గొన్నారు.

## పెదయ్యస్వామి గౌడ్ పినపెద్దలకు ఘనంగా సన్మానం

**కనగానపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త :** కురబల ఆరాధ్యదైవం 77గుడి కట్ల అగ్ర గన్యుడు శ్రీ అతకల్లపట్నం కనగానపల్లి పెద్దయ్య స్వామి వారి గౌడు, పినపెద్దలను గుడి కాపులు, కురుబ కులస్తులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని పెదయ్యస్వామి దేవాలయంలో ఆదివారం కనగానపల్లి పెద్దయ్య స్వామికి గౌడ్‌ను, పినపెద్దగాను పని చేసిన గౌడు నాగేష, పినపెద్ద ఉజ్జన్నలను స్వామి కాపులు, కురుబ కులస్తులు, గ్రామస్తులు, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దాదాపు 40 సంవత్సరాలుపైగా స్వామి వారికి వీరిద్దరూ చేసిన సేవలను వారు ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం వారికి శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించి గ్రామంలో ఊరేగంపుగా డోలు, వాయిద్యాల నడుమ ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో కురుబ కులస్తులు, స్వామి కాపులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


గౌడ్ నాగేష్ పిన పెద్ద ఉజ్జన్నలను సన్మానిస్తున్న దృశ్యం

## బాధ్యతలు స్వీకరించిన సిఐ

బాధ్యతలు స్వీకరిస్తున్న సిఐ శ్రీనివాసులు

హిందూపురం టౌన్, ఆగస్టు 27 ప్రభాతవార్త

హిందూపురం టూటౌన్ సిఐగా వున్న శ్రీనివాసులును హిందూపురం అప్‌గ్రేడ్ సిఐగా బదిలీ చేస్తూ ఇటీవల పోలీసుశాఖ ఉన్నతాధి కారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆదివారం సిఐ శ్రీనివాసులు పోలీసుస్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పోలీసుస్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధ్యతలు స్వీకరించిన సిఐ శ్రీనివాసులుకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవంగా ముత్యాలమ్మ ఊరేగింపు

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

హిందూపురం టౌన్, ఆగస్టు 27 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని శ్రీకంఠపురంలో ఆదివారం శ్రీముత్యాలమ్మ ఊరేగింపు వైభవంగా జరిగింది. 5 ఏళ్లకు ఒకసారి జరిగే ముత్యాలమ్మ జాతరను వైభవంగా నిర్వహిస్తారు. శ్రీకంఠపురం ఆడపడుచుగా భావించే అమ్మవారు చిలమత్తూరు మండలం వెంకటాపురం నుండి ఐదు సంవత్సరాలకు ఒకసారి శ్రీకంఠపురంకు రావడం జరుగుతుంది. ఇందులో భాగంగా అమ్మవారు గత ఏప్రిల్ నెలలో శ్రీకంఠపురంకు వచ్చేసి స్థానికంగా వున్న వుత్యాలమ్మ దేవాలయంలో గత ఐదు నెలలుగా అమ్మవారు ప్రత్యేక పూజలు అందుకుని గ్రామవాసులు నేడు అమ్మవారిని ఆడబిడ్డ లాంచనాలను ఇచ్చి అమ్మవారును వెంకటాపురంకు ఊరేగింపుగా తీసుకెళ్తారు. ఇందులో భాగంగా పట్టణంలోని అమ్మవారి ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని ఊరేగిస్తూ తీసుకెళ్లారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పూర్వపు విద్యార్థుల కలయిక

బొమ్మనహాళ్, ఆగస్టు 27 ప్రభాతవార్త

మండలంలోని దర్గాహొన్నూరు గ్రామంలోని జడ్పి ఉన్నత పాఠవాలలో 2000-2001 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. సుమారు 23 ఏళ్ల తర్వాత ఒకరికొకరు కలుసుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అప్పుడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు బండయ్య, తిమ్మప్ప,రామస్వామి, రామక్క, వన్నారెడ్డి, వన్నప్ప, శీనప్పలకు ఘనంగా సన్మానించి పూర్వ విద్యార్థులంతా కలిసి జ్ఞాపికలను అందజేశారు. విద్యార్థులంతా కలిసి ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం ఆర్షనీయమని ఇలా కలుసుకుని యోగక్షేమాలు తెలుసుకుని ఎవరు ఏ ఇబ్బందుల్లో ఉన్న ఆదుకునే విధంగా ఒకరినొకరు తోడ్పాటు కావాలని ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు రవి ప్రసాద్ అన్నారు. పూర్వ విద్యార్థులు గత స్మృతులను గుర్తు చేసుకుంటూ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా రోజంతా సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గణేష్, సోమేష్, సోమనాథ్‌గౌడ్, రాతింటి వన్నూరుస్వామి, ఎర్రప్ప, చంద్ర రమాదేవి, ఫరీదా తదితరులు పాల్గొన్నారు.

## మడకశిరలో స్పీడు పెంచిన సైకిల్

తేదేపా జెండా ఎగరడం ఖాయమంటున్న తెలుగు తమ్ముళ్లు

గుడిబండ, ఆగస్టు 27 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ స్పీడు పెంచింది. నియోజకవర్గంలో ఇంత వరకూ వర్గపోరుతో సతమతమైన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులకు అధిష్టానం స్పష్టతనిస్తూ మడకశిర నియోజకవర్గం పూర్తి బాధ్యతలను గుండుమల తిప్పేస్వామికి అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేయడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వచ్చింది. అలాగే వైకాపా ప్రభుత్వంపై నియోజకవర్గ ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతను అందిపుచ్చుకుని వారిని తెలుగుదేశం పార్టీ వైపు మళ్లించడంలో గుండుమల తిప్పేస్వామి సఫలీకృతులయ్యారనే చెప్పవచ్చు. అలాగే మడకశిర నియోజకవర్గం పరిశృలకులు పార్టీ సారధిరెడ్డి నియోజకవర్గంలోని తెదేపా కార్యకర్తలు నాడిని తెలుసుకుని తెలుగుదఏశం పార్టీ పూర్తి బాధ్యతలు గుండుమల తిప్పేస్వామికి అప్పగించేందుకు కృషి చేయడం, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి లాంటి సీనియర్ నాయకులు కూడా గుండుమల తిప్పేస్వామికి తోడవడంతో తెలుగుదేశం పార్టీ బలంగా తయారైంది. ఈ క్రమంలోనే వైకాపా నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. ఇటీవల నియోజకవర్గంలో జనవరి వార్డు మెంబర్లు ఎన్నికల్లో గుండుమల తిప్పేస్వామి నియమించిన అభ్యర్థులే గెలువడంతో తెలుగుదేశం పార్టీలో ఉత్సాహం నెలకుంది. అలాగే అధిష్టానం చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు చేరువ చేస్తున్నారు. అదే విధంగా వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుపడటం, తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రజలను తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షితులను చేస్తూ తెలుగుదేం పార్టీని బలోపేతం చేసేందుకు గుండుమల తిప్పేస్వామి అహర్నిశలు కష్టపడుతున్నారనడంలో అతిశయోక్తి లేదు. ఈ కార్యక్రమంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మడకశిరలో గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలుపొందుతారనడంలో ఎలాంటి సందేహం లేదని ప్రజలు చర్చించుకుటున్నారన్నారు.

## మహిళలతో సూపర్ సిక్స్‌పై అవగాహన

- అవగాహన కల్పిస్తున్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

మహిళలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అగళి, ఆగస్టు 27 ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడు నారాచంద్రబాబునాయుడు ఇటీవల మినీ మేనిఫెస్టోను ప్రకటించి సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి పార్టీ నాయకులను, కార్యకర్తలను సిద్దంచేస్తున్నారు. అందులోభాగంగా రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మడకశిర నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి కోడిపల్లిలో మహిళలతోసూపర్‌సిక్స్ ఆవశ్యకతను ప్రాధాన్యతను వివరించారు. 18 సంవత్సరాలు నిండిన మహిళలకు ప్రతి నెలా 1500 ప్రకారం ఇటిలో ఎంతమంది ఉంటే అందరికీ ఆర్థిక సాయం అందజేస్తామని, అదే విధంగా చదువుకునేపిల్లలకు ఇంటిలో ఎంతమందిఉంటే అందరికీ ఒక్కొక్కరికీ 15వేల ప్రకారం అందజేస్తామని, తల్లిదీవెన కింద అందజేస్తామన్నారు. ఉచితంగా మహిళలకు 3 సిలెండర్లను ఇవ్వడంతోపాటు జల్లా వ్యాప్తంగా ఉచితంగా బస్సు ప్రయాణానికి అవకాశం కల్పిస్తామని ప్రతి రైతుకు ఏటా పెట్టుబడిసాయం కింద 20వేలు అందజేస్తామని ఇలాంటి సౌకర్యాలను చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే కల్పిస్తారని, అందుకే మహిళలు, ప్రజలు, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఓట్లతో ఆశీర్వదించాలని కోరారు. అందుకు మహిళల నుంచి మంచి స్పందన వచ్చింది. గతంలో అధికారంలో ఉన్నప్పుడు మడకశిర నియోజకవర్గానికి 40 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ తెచ్చి ప్రజలకు పంచామని రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రొళ్ల, గుండుమల, గుడిబండలో మూడు రెసిడెన్షియల్ కళాశాలలు, హాస్టళ్లను తెచ్చామని, అదే విధంగా దశాబ్ద కాలంగా ప్రజలు ఆశిస్తున్న హైవే రోడ్డును మంజూరు చేయించామని, ఇలాంటి మంచిపనులు చేశాము కాబట్టి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, బసవరాజు, సర్పంచు నరసింహమూర్తి, నాయకులు మల్లిక, సోమన్న, రమేష్, హనుమప్ప, రాజు తదితరులు ఉన్నారు.

## వివిధ శుభకార్యాల్లో గుండుమల


శుభకార్యాల్లో పాల్గొన్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

అగళి, ఆగస్టు 27 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆదివారం సుడిగాలి పర్యటన చేశారు. శ్రావణమాసం కావడంతో వివాహాలు, గృహ ప్రవేశాలు, సత్యనారాయణ పూజా కార్యక్రమాలు జరిగాయి. మధూడి గ్రామంలో బిసి సెల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిప్పేస్వామి నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. అదే విధంగా అగళికి చెందిన బోయ నాగరాజు గృహ ప్రవేశానికి హాజరవడంతోపాటు కోడిపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో జరిగిన వివాహ కార్యక్రమానికి హాజరై వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, మాజీ ఎంపిపి బసవరాజు, రంగ, విక్కి, సర్పంచు నరసింహమూర్తి, మాజీ ఎంపిటిసి మల్లిక, నాయకులు జయరామ్, రమేష్, సోమన్న, శంకరప్ప తదితరులు హాజరయ్యారు.

## వేసవి తరహాలో మండుతున్న ఎండలు..!

- బయట వేడి, ఇంట్లో ఉక్కపోతలతో జనం సతమతం
- చిరు జల్లులు మినహా జాడలేని భారీ వర్షాలు


మధ్యాన్నం 12 గంటల సమయంలో జనంలేక వెలవెలబోతున్న ఉరవకొండ పట్టణంలో ప్రధాన రహదారి ప్రాంతం

ఉరవకొండ, ఆగస్టు 27 ప్రభాతవార్త

వేసవిను తలపించేలా ఎండలు మండిపోతున్నాయి. దాదాపు పక్షం రోజులుగా పగటి ఉష్ణోగ్రత్తలు గణనీయంగా పెరగడంతో బయట ఎండ, ఇంట్లో ఉక్కపోతలతో జనం సతమతవుతున్నారు. సాధారణంగా ఆగస్టు నెలలో వర్షాలు కురిసి వాతావరణం చల్లగా ఉండాల్సి ఉండగా అందుకు భిన్నంగా నేడు వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఖరీఫ్ పంట కాలం ప్రారంభమై దాదాపు 3 నెలల కాలం కావస్తుండగా సరైన వర్షాల జాడే లేకపోగా అప్పుడప్పుడు తేలికపాటి జల్లులు మాత్రమే కురుస్తున్నాయి. ఎండ ధాటికి ప్రధాన పంట వేరుశెనగ ఎండుముఖం పడుతోంది. ఆగస్టు నెలలోనూ ఇంట్లో ఫ్యాన్ వేసుకోకపోతే క్షణం కూడా ఉండలేనంతగా ఉక్కపోత ఉంటోంది. వేసవిను తలపించే ఎండల ధాటికి రోడ్లపై వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వరణుడు ఎప్పుడు కరుణిస్తాడోనని అందరూ ఎదురుచూస్తున్నారు.

## 29 నుండి 31 వరకు మహాగణపతి సమేత గోపాలకృష్ణ విగ్రహ, ధ్వజ, శిఖర కలశ ప్రతిష్టాపన మహోత్సవాలు

-30న గ్రామోత్సవం, 31వ ప్రతిష్టాపన ఉత్సవాలు

నూతనంగా నిర్మించిన గోపాలకృష్ణ మందిరం

ఉరవకొండ, ఆగస్టు 27 ప్రభాతవార్త : పట్టణంలోని అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారికి పక్కనగల గోపాలకృష్ణ ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం శ్రావణ శుద్ధ త్రయోదశి 29వ తేదీ నుండి 31పౌర్ణమివరకు 3 రోజుల పాటు గణపతి, గోపాలకృష్ణ విగ్రహ, ధ్వజ, శిఖర కలశ ప్రతిష్టాపన మహోత్సవాలు జరుగుతాయని యాదవ సంఘం తెలిపింది. వేద పండితులు ఫణిస్వామి ఆధ్వర్యంలో జరిగే ప్రతిష్టాపనోత్సవాల్లో భాగంగా ఈనెల 29న మంగళవారం గంగపూజ, గోపూజ. యాగశాల ప్రవేశం, కళశ స్థాపన, దీక్షా, గణపతి హోమాలు జరుగనున్నాయి. 30న బుధవారం గ్రామోత్సవం, ప్రతిష్టామూర్తుల హోమాలు జరుగనుండగా 31న గురువారం సూర్యోదయ పూర్వం యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, శిఖర ప్రతిష్ట బింబ కళన్యాసములు, ప్రాణప్రతిష్ట, పూర్ణాహుతి, మహా మంగళ హారతి కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూసీ సభ్యులు ఎన్.రఘువీరారెడ్డి, ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, ఎమ్మెల్యేలు పయ్యావుల కేశవ్, అనంత వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మెన్ యన్.హరీష్‌కుమార్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.

## నేడు వెంకటేశ్వరస్వామి గ్రామోత్సవం

- 29న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణ మహోత్సవం

వెంకటేశ్వరస్వామి మూలవిరాట్, లక్ష్మి అమ్మవారి మూలవిరాట్

ఉరవకొండ, ఆగస్టు 27 ప్రభాతవార్త

పట్టణంలోని భద్రప్ప బావి ప్రాంతంలోగల లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం శ్రావణ శుద్ధ ద్వాదశి 28న సోమవారం వెంకటేశ్వరస్వామి గ్రామోత్సవం,29న త్రయోదశి మంగళవారం శ్రీదేవి,భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణ మహోత్సవం జరుగుతుందని ఆలయ శాశ్వతధర్మకర్తలు, ఆలయకమిటీ తెలిపింది. సోమవారం సాయంత్రం 4.30 గంటలకు గాంధీ బజార్ ప్రాంతంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంవద్ద నుండి వెంకటేశ్వరస్వామి గ్రామోత్సవం పుర వీధుల గుండా నిర్వహించడం జరుగుతుందన్నారు. 29న మంగళవారం ఉదయం 8 గంటలకు లక్ష్మిగణేశ, లక్ష్మినారాయణ హోమాలు, వరుణయాగం, ప్రజల శ్రేయస్సుకై కుబేర హోమాలు, పూర్ణాహుతి జరుగుతాయని అనంతరం 12.15 గంటలకు శ్రీదేవి, భూదేవి సహిత శ్రీనివాస కళ్యాణ మహోత్సవం జరుగుతుందని తెలిపారు. అనంతరం భక్తులకు అన్నాదాన కార్యక్రమం జరుగుతుందని ఆలయ కమిటీ వివరించింది.

## సత్యసాయి నీటి సరఫరా కార్మికుల వినూత్న నిరసన

పుట్టపర్తిటౌన్, ఆగస్టు 27, ప్రభాతవార్త

సత్యసాయి త్రాగునీటి సరఫరా కార్మికులు పొర్లు దండాలతో వినూత్నంగా నిరసన చేపట్టారు. ఆదివారం మూడవ రోజు సమ్మెలో భాగంగా పట్టణంలోని పంప్ హౌస్ వద్ద సత్యసాయి చిత్రపటాన్ని ఉంచి పూజలు నిర్వహించి ప్రజల దాహార్తి తీర్చడానికి నీవు ఏర్పాటు చేసిన త్రాగునీటి పథకాన్ని నీవే కాపాడు స్వామి,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించమని పొర్లుదండాలు చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరచి కార్మికులకు రావాల్సిన బకాయిలు చెల్లించి పథకం నిర్వహించాలని కోరారు. తమ సమ్మెతో అటు ప్రజలకు త్రాగునీరు అందడం లేదని, ఐదు నెలల వేతనాలు ఇవ్వకుంటే ఏమితిని బ్రతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మధు, ప్రభు, వేణు, చంద్ర, శ్రీనివాస్, తిరుపాల్, హరి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

### త్రాగునీటి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం -మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

ప్రజల దాహార్తి తీర్చడానికి సత్యసాయి బాబా ఆనాడు కోట్లాది రూపాయలతో నిర్మించిన నీటి పథకాన్ని ప్రభుత్వం నీర్వీర్యం చేస్తుందని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం పల్లె టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, ఆ పథకాన్ని సక్రమంగా నిర్వహించలేని స్థితిలో ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటన్నారు. టిడిపి హాయంలో కార్మికుల వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా అమలు చేసిందన్నారు. ఈ పథకం క్రింద 572 మంది కార్మికులు పని చేస్తున్నారని, వారందరికీ పెండింలో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ఈ నెల 30న పిఇటి, పిడిల జరనల్ బాడీ సమావేశం

కొత్తచెరువు,ఆగస్టు 27, ప్రభాతవార్త

ఈ నెల 30వ తేదిన శ్రీసత్యసాయి జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యా, ఉపాధ్యాఉలకు జనరల్ బాడీ మీటింగ్‌ను ఏర్పాటు చేసినట్లు శ్రీసత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి యు.మీనాక్షి ఒక పత్రికటనలో తెలిపారు. ఈ జనరల్ బాడీ మీటింగ్‌కి జిల్లాలోని అన్ని యాజమాన్యల్లో పని చేసే పిడిలు, పిఇటిలు ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని డిఇఓ తెలియజేశారు. జిల్లాలోని నియోజకవర్గ స్థాయిలో పిడిలను ఇన్‌చార్జ్‌లుగా నియమించారు. వారి వివరాలు ఇలా పుట్టపర్తి నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా కె.వెంకేటస్, కదిరి నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా చంద్రనాయక్, ధర్మవరం నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా నాగేంద్ర, పెనుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా కృష్ణవేణి, హిందూపురంనియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా లోకనాథ్, మడకశిర నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా ప్రకాష్ రెడ్డిలనునియమించినట్లు తెలిపారు. ఈ సమావేశాలు ఆయానియోజకవర్గ కేంద్రంలో నిర్వహించబడతాయని ఆమె తెలియజేశారు.

## ఫేస్ వ్యాక్సింగ్ సహజంగా..

అవాంఛిత రోమాలు మహిళల అందాన్ని దెబ్బతీస్తుంటాయి. ముఖ్యంగా పై పెదవి, గడ్డం, కొంతమందికి బుగ్గల పైనా ఇవి పెరుగుతుంటాయి. ఈ అసౌకర్యాన్ని దూరం చేసుకోవ డానికి చాలామంది వ్యాక్సింగ్ పద్ధతిని ఆశ్రయిస్తుంటారు. అయితే ముఖంపై వ్యాక్సింగ్ చేయడం వల్ల పలు దుష్ప్ర భావాలు ఎదురవుతాయం టున్నారు నిపుణులు. అందుకే సహజసిద్ధమైన పద్ధతుల్లోనే ముఖంపై అవాంఛిత రోమాల్ని తొలగించ

03ATP26_03ATP26.qxd 27-08-2023 PM 11:11 Page 1



## నాగరాజుకు డాక్టరేట్ ప్రదానం

నాగరాజు

**యాడికి, ఆగస్టు 27 ప్రభాతవార్త**

యాడికి గ్రామ విద్యార్థి నాగరాజుకు రసాయనశాస్త్రంలో పరిశోధనలు చేసినందుకు శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి మూడే దామ్లానాయక్ తెలిపారు. ఆచార్య సి.వెంకట్రావు పర్యవేక్షణలో "సింథసిస్ ఆఫ్ బయో యాక్టివ్ నావల్ హైడ్రో సైక్లిక్ కాంపౌండ్స్" అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వివరించారు. నాగరాజు పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా జనరల్స్‌లో అనేక పరిశోధన పాత్రలను ప్రచురించినట్లు వెల్లడించారు. అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశోధన పాత్రలను సమర్పించారు. నాగరాజు 1994-1999 బ్యాచ్‌కు చెందిన యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి. వెంకటలక్ష్మి, నారాయణ దంపతుల కుమారుడు నాగరాజు, నాగరాజుకు డాక్టరేట్ అవార్డు రావడంపై పలువురు ఆచార్యులు, పరిశోధకులు, బంధు, మిత్రులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## ఏఆర్ఎస్ఐ షంషీర్‌వలి మృతదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

ప్రభుత్వ లాంచనాలతో షంషీర్‌వలి అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం

**యాడికి, ఆగస్టు 27 ప్రభాతవార్త**

అనంతపురం ఏఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఏఆర్ఎస్ఐ షంషీర్‌వలి మృతదేహానికి ఆదివారం మండలంలోని వేములపాడు గ్రామంలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లా పోలీసు అధికారులు సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, తేజ్‌పాల్‌లు పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. 1984 సంవత్సరంలో పోలీసుశాఖలో షంషీర్‌వలి చేరారు. గత కొన్ని రోజులుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. అనంతపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. వలి స్వగ్రామమైన యాడికి మండలం వేములపాడు గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాడికి ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి, మృతుని కుటుంబసభ్యులు, బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని కాపాడిన సిఐ

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని కాపాడిన పోలీసులు

**యాడికి, ఆగస్టు 27 ప్రభాతవార్త**

పెద్దవడుగూరు మండలం ముప్పాలగుత్తి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన భార్య కాపురానికి రాలేదని మనస్థాపంతో రాయలచెరువు గ్రామ సమీపంలోని రైల్వేట్రాక్‌పై ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్నాడన్న సమాచారం తెలుసుకున్న యాడికి సిఐ శంకర్‌రెడ్డి ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డితో కలిసి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని అతన్ని కాపాడి కౌన్సెలింగ్ ఇచ్చి బంధువులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఇంటి పైకప్పు కూలి వృద్ధుడు మృతి

మృతి చెందిన వెంకటరామిరెడ్డి

**యాడికి, ఆగస్టు 27 ప్రభాతవార్త**

మండలంలోని తిప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉమ్మడి వెంకటరామిరెడ్డి (65) అనే వృద్ధుడు ఆదివారం ఉదయం ఇంటిలో పడుకుని వుండగా ప్రమాదవ శాత్తు ఇంటిపైకప్పు కూలడంతో వెంకటరామిరెడ్డి అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతుని భార్య వంట గదిలో వుండడంతో ఎటువంటి గాయాలు కాలేదని గ్రామస్తులు తెలిపారు.

## ఛలో విజయవాడ విజయవంతం చేయండి

మాట్లాడుతున్న ఎపిటిఎఫ్ నాయకులు

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 27 ప్రభాతవార్త**

ఎపిటిఎఫ్ అనంతపురం జిల్లా కార్యవర్గ సమావేశ అధ్యక్షులు డాయల్ వెంకటేష్‌రాణి అధ్యక్షతన స్థానిక ఉపాధ్యాయ భవన్ లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డి.బి.నరసింహులు ప్రసంగిస్తూ సిపిఎస్ రద్దుకై తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమం సెప్టెంబర్ 1వ తేదిన తరలి వెళ్తున్న ఉపాధ్యాయులకు మద్దతుగా ఎపి టిఎఫ్ అనంత పురం జిల్లా శాఖ పక్షాన రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు తరలి వెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిస్తూ ప్రభుత్వం సూచిస్తున్న జిపిఎస్ శాస్త్రీయ బద్ధంగా లేదని ఇది ఎంతవరకు ఏ ఉపాధ్యాయులకు ఉద్యోగులకు ఆమోదం కాదని కావున సత్వరమే ఓపిఎస్ అమలుకు మాత్రమే పరిష్కారం అని ఇది అమలు అయ్యేదాకా ఎట్టి పరిస్థితులలోను దశలవారి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శ బి.నర సంహులు, అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు రాయల వెంకటేష్, సిరా జుద్దీన్, సబ్ కమిటీ సభ్యులు సతీష్‌కుమార్, ఓబుళేష్, రాష్ట్ర కౌన్సిలర్లు రమ ణ, సర్దార్‌వలి, సీనియర్ నాయకులు నాగభూషణ, శ్రీనివాసులు, మండల నాయకులు హనుమంతు, నరేష్, తిప్పేస్వామి, రామాంజినేయులు, హిమగి రిప్రసాద్, సలాం, ఎం.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన బొమ్మనశ్రీరామిరెడ్డి

నూతన వధు వరులను ఆశీర్వ దిస్తున్న దృశ్యం

**శింగనమల, ఆగస్టు 27 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఉల్లికల్లు గ్రామానికి చెందిన గోగుల రమా దేవి, రామకృష్ణల కుమార్తె మౌ నిక-ఉదయ్‌కుమార్‌ల వివా హ వేడుకకు ఆదివారం సింగిల్ విం డో అధ్యక్షులు బొమ్మనశ్రీ రామి రెడ్డి హాజరై నూతన వధు వరులను ఆశీర్వదించారు. ఆయన వెంట వైకాపా నా యకులు వెంకట నారాయణ, చాగంటి సుబ్బారెడ్డి, సాకే లోకనాథ్, ప్రేమ్‌నాథ్‌రెడ్డిలు హాజరయ్యారు.

## కొనసాగుతున్న సత్యసాయి వాటర్ సప్లైయి కార్మికల సమ్మె

**బుక్కరాయసముద్రం, ఆగస్టు 27 ప్రభాతవార్త**

సమ్మెలో పాల్గొన్న శ్రీ సత్యసాయి కార్మికులు

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని శ్రీ సత్యసాయి వాట ర్ సప్లైయి కార్మికులసమ్మె ఆదివా రానికి 3వ రోజుకు చేరుకుం ది. ఉమ్మడి అనంతపురం జిల్లా లో తాగునీటి కొరత తీవ్రంగ ఉన్నది. స్వర్గీయ శ్రీ భగవాన్ సత్యసాయి బాబ జిల్లా ప్రజల దాహరి తీర్చ డానికి జిల్లా వ్యాప్తం గ మంచి నీటి ట్యాంకులు ఏర్పాటు చేసి తాగునీరు అందిస్తున్న ట్రస్టును ప్రభు త్వంలో విలీనంచేయడం జరిగింది. ఈ తరనంలో సత్య సాయి కార్మికులకు వేతనాలు చెల్లించడంతో జ్యాప్యం జరుగుచున్నది. జిల్లా వ్యాప్తంగ నీట ిసరఫరా బంద్ చేయడంతో మంచి నీటి కొరకు ప్రజలు నీటికొరతతో ఇబ్బందులకు పడుచ ున్నారు. గత మూడు రోజుల నుండి కొనసాగిస్తున్న సమ్మెకు సంబందించి సంబం దిత అదికారు లుగాని, జిల్లా అదికారులు ఇంత వరకు స్పందిం చలేదు. కార్మికులకు రావల సిన 5 నెలల వేతనాలతోపాటి పిఎఫ్, ఇఎస్ఐ ,గ్ర్యాట్యుటీ చెల్లించేం తవరకు సమ్మె కొనసాగిస్తామని ట్రేడ్ యూనియన్ నాయకులు కె.రాఘవేం ద్రచారి, ఉపేంద్ర కుమార్, విశ్వరూప ,నల్లప్ప, లక్ష్మన్న. దేవదాస్, నాగరాజు, గంగప్ప, కు మార్,నాయుడు, గోవిందు, సుమంత్ నరహరి తదితిరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 27 ప్రభాతవార్త**

నిరసన తెలియజేస్తున్న దృశ్యం

అనంతపురం జిల్లా ఎపిటిఎఫ్ - 1938 జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆది వారం కలెక్టరేట్ ముందు నిరసన తె లియజేశారు. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులకు జీతాలు చెల్లిం చాలని, జూన్ నెలలో విద్యా శాఖ లో బదిలీలు, రీ-అపోర్ట్స్మెంట్, పదోన్న తులు పొందిన ఉపాధ్యా యులు, ప్రధానోపాధ్యా యులు, ఎంఈఓ-2, +2 పిజిటిలకు మూడు నెల తలుగా జీతాలు రాని విషయం తెలియజేశారు. అనేక సార్లు ప్రభుత్వం దృ ష్టికి తీసుకెళ్లినప్పటికీ నేటికీ కూడా జీతాలు రాని కారణంగా అనేక ఇబ్బందు లకు గురవుతు న్నామని వాపోయారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కె.కులశేఖర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు పివి ప్రసాద్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు జి.రవీంద్ర శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి విశ్వనాథ్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉదయగిరి, మహ్మద్‌రఫీ, జిల్లా అ ధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు రవీంద్ర శ్రీనివాసరెడ్డి, జిల్లా నాయకులు ఆంజినే యులునాయక్, శ్రీనివాసనాయక్, రామకృష్ణ, షమీర్, ఆదినారాయణ, గో విందరెడ్డి, ఫెడరేషన్ ముఖ్య కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రైపర్ ఎస్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 27 ప్రభాతవార్త**

ఆదివారం కూడేరు మండలం ఇప్పేరు గ్రామంలో రాఘవేంద్ర ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎష్ యూనిట్-1 వారు యువ మిత్ర యూత్ వెల్ఫేర్ అసోషియేషన్, కేర్ అండ్ క్యూర్, శాంతి మల్టీస్పెషాలిటీ హాస్టల్స్ సహకార ంతో మెగా వైద్యశిభిరం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఇప్పేరు గ్రామ ప్రజలు 300 మంది వైద్య సదుపా యాలు పొందంఆరు. అనంతరం ప్రజలకు మెడికల్ టీం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నెహ్రూ యువకేంద్రం ప్రోగ్రాం ఇన్‌చార్జ్ గోవర్ధన్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. రైపర్ ఎస్ఎస్ఎస్, యువమిత్ర యూత్ వెల్ఫేర్ అసోషి యేషన్, కేర్ అండ్ క్యూర్ ఆసుపత్రి వారు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా వైద్య సదుపాయాలు అందించడం అభినందనీయం అని అన్నారు.

## ఆంజినేయులు కుటుంబానికి టీడీపీ పార్టీ అండగా ఉంటుంది

**- తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు**

ఆంజినేయులు మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**శింగనమల, ఆగస్టు 27 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గురుగు ంట్ల గ్రామంలో టీడీపీ కార్యకర్త హరి జన ఆంజినేయులు ఆది వారం అనారోగ్యంతో మృతి చెం దిన విషయం తెలుసుకున్న తెలు గు యువత రాష్ట్ర అధికార ప్రతి నిధి దండు శ్రీనివాసులు వారి ఇంటికి వెళ్లి రూ.10వేలు ఆర్థిక సాయంగా అందించారు. అనం తరం ఆంజి నేయులు మృతదేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండా లని వారి కుటుంబ సభ్యులకు భరోసా అందించారు. ఆయన వెంట టిడిపి నేతలు బాలన్న, దాసరి గంగాధర్, బండి పరుశురామ్, టిడిపి అధికార ప్రతినిధి బండి పరుశురామ్, టీడీపీ నాయకులు బెస్త నారాయణస్వామి, దైవ యత్నం, ప్రసాద్‌నాయక్, లి ంగమయ్య, రత్నమయ్య, వెంకటన్న, శివ య్య, ఓబులేసు, మారుతి, లక్ష్మన్న, మోహన్, అక్కులప్ప, ప్రసాద్; దాస వెంకటరమణ, సోము తదితరులు ఉన్నారు.

## స్కూల్ బస్ పునరుద్ధరించండి

**యల్లనూరు, ఆగస్టు 27 ప్రభాతవార్త**

తాడిపత్రి నుండి యల్లనూరుకు ఉదయం 7 గంటలకు కళాశాలల విద్యార్థుల కోసం బస్‌పాస్‌ల బస్సు వస్తుండేదని జూన్ నుండి బస్ రావడం లేదు. దీంతో కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సర్వీసు పునరుద్ధరించాలని యల్లనూరు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. అలాగే మూడు సర్వీసులు తిరుగుతుండేవని సెలవు రోజుల్లో ఒక సర్వీసు కూడా రావడం లేదన్నారు. దీంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మూడు సర్వీసులు నడపాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన తెలుగు తమ్ముళ్లు


నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న టీడీపీ నేతలు

**శింగనమల, ఆగస్టు 27 ప్రభాతవార్త**

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ కూతురు గౌతమి -నిఖిల్ వివాహానికి ఆది వారం తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూ ర్తి, పర్వతనేని శ్రీధర్‌బాబు, మాజీ జడ్పిటిసిలు రామలింగారెడ్డి, ఆలం వెంకట నరస నాయుడు, రైతు సంఘం నాయకులు వెంకటేశ్వరనాయుడు, జిల్లా కార్య దర్శి ఇల్లూరు రామాంజినేయులు, సాధికార కమిటీ జిల్లా అధ్యక్షులు వడ్డే వన్నూరు, గేట్ కృష్ణరెడ్డి, మాసుల్ చంద్రమోహన్, రాఘవనాయుడు, చెంద్రాయుడు, జాఫర్, రాజన్న, నరేంద్రకుమార్ యాదవ్, కోయగూర పెద్దన్న, లోలూరు నారాయణ స్వామి, తరిమెల చిరంజీవి తదితరులు హాజరైన నూతన వధువరులను ఆశీర్వదించారు.

## వివాహానికి ఆర్థిక సాయం

**శింగనమల, ఆగస్టు 27 ప్రభాతవార్త**

ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

మండలవరిధిలోని ఆనందరావు పేట గ్రామ నివాసి గువ్వల లక్ష్మిదేవి-గువ్వల ఆ దెప్ప కుమార్తె జోత్స్న వివాహానికి ఆది వారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతి నిధి దండు శ్రీనివాసులు రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. నిరుపేద కుటుం బా ల వివాహాలకు ఆర్థిక సాయం అంది ంచడం ఎంతో సంతోషకరమని వారి వైవాహిక జీవితం సుఖ సంతో షాలతో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గువ్వ ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నయన మనోహరం అమ్మవారి ప్రతిష్ఠ

**అనంతపురం ఓల్డ్‌టౌన్, ఆగస్టు 27 ప్రభాతవార్త**

స్థానిక హెచ్ఎల్‌సి కాలనీలోని శ్రీఅక్కల్‌కోట్ మహారాజ్, వలి స్వామి ఆశ్రమంలో శ్రీకోల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవా రి విగ్రహ ప్రతిష్ఠ వేదమంత్రోచ్చా రణలతో వేదపండితులు ఆదివారం నిర్వ హించారు. మూడు రోజులుగా మందిరంలో విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. శ్రావణ ఏకాదశి పర్వదినాన్ని పురస్క రించుకుని మందిరంలో కోల్హాపూర్ మహా లక్ష్మి, ఆంజనేయస్వామి, విగ్రహాలను పండితులు సత్యనా రాయణ ప్రతిష్ఠిం చారు. మూల మ ంత్ర హోమాలు, గణపతి హోమాలు నిర్వహిస్తూ నాగుల కట్ట ప్రతిష్ఠించారు. బలిహారము, మహా మంగళహారతి నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, విజయ్‌కుమార్, సీతాలక్ష్మి, నాగేశ్వ రరావు, విజయ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళ

**అనంతపురం, ఆగస్టు 27 ప్రభాతవార్త బ్యూరో**

స్థానిక ఆర్‌డిటి స్టేడియం ఎదురుగా ఉన్న ఉప్పరపల్లె రోడ్డులోని ఏఎఫ్ ఎకాజలీ సెంటర్‌లో ఏఎఫ్ ఎకాలజీ సెంటర్, హెటిరో వారి ఆధ్వర్యంలో వివి ధ ఉద్యోగముల కొరకు ఈ నెల 30(బుధవారం) నిరుద్యోగ యువతీ యు వకుల కొరకు ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నామని ఏఎఫ్ ఎకాజలీ సెంటర్ డైరెక్టర్ డా.వైవి.మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకుగాను డిగ్రీ/పి జి(బిఎస్సీ/ఎంఎస్సి కెమిస్ట్రీ, బికాం, బిఎ, బిఫార్మసీ, ఎం.ఫార్మసీ, ఐటిఐ ఫిట్టర్, డిప్లమో మెకానికల్ (2020-21-22-23 పాసైన) 20 నుంచి 27 ఏళ్లు వయస్సు గల వారు అర్హులన్నారు.

## ఉచిత ఉద్యోగ సంసిద్ధత నైపుణ్య శిక్షణ, ఉపాధి

**అనంతపురం, ఆగస్టు 27 ప్రభాతవార్త బ్యూరో**

మన అనంతపురంలో నిరుద్యోగ యువతకు ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ ఆధ్వ ర్యంలో సెల్ఫ్ లర్నింగ్ సెంటర్‌లో 60 రోజులపాటు ఉచిత బేసిక్ కం ప్యూటె ర్ స్కిల్స్, టాలీ, ఎంఎస్ ఆఫీస్, కంప్యూటర్ టైపింగ్ (తెలుగు+ తెలుగు), లైఫ్ స్కిల్స్, వర్కింగ్ ప్లేస్ ఎథిక్స్, బేసిక్ స్పోకెన్ ఇంగ్లీష్, కస్టమర్ రిలేషన్‌షిప్ స్కిల్స్ కోర్సులలో శిక్షణ ఇవ్వబడునని అనంతపు రంలోని ఉప్పరపల్లి రోడ్డులోగల ఆర్‌డిటి సెంటర్ దగ్గరగల ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకుగాను 20 నుంచి 30 సంవత్సరాలు గల విద్యార్థులు అర్హులన్నారు. ఇంటర్మీడియెట్ పాస్/ఫెయిల్, డిప్లమోపాస్, డిగ్రీ పాస్/ఫెయిల్/డిస్ 2, బిటెక్ పాస్/ఫెయిల్/డిస్కంటిన్యూ అయిన వారు అర్హు లని తెలిపారు. సెప్టెంబర్ 4 నుంచి బ్యాచ్ ప్రారంభం అవుతుందని తెలిపారు.

## వైభవంగా మడివాళ మాచిదేవ ఉత్సవాలు ప్రారంభం

**అమరాపురం,ఆగస్టు 27,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చిట్నాడుగు గ్రామంలో మడివాళ మాచిదేవ ఉత్సవాలు ఆలయ ధర్మకర్త సి.సిద్దేశ్వర ఆధ్వర్యంలో ప్రారంభమైనది. ఈ సందర్భంగా స్వామి వారికి పూలతో అలంకరణ చేసి విశేషపూజలు నిర్వహించారు. అదేవిధంగా భక్తులచేత భజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇందులో చిత్తప్పస్వామి, మంజునాథ్, తిప్పేస్వామి, నరసింహప్ప పాల్గొన్నారు.

## పుట్టపర్తి నుండి అరుణచలంకు ప్రత్యేక బస్సు

**పుట్టపర్తిరూరల్, ఆగస్టు 27, ప్రభాతవార్త**

శ్రావణ పూర్ణిమ సందర్భంగా పుట్టపర్తి నుండి అరుణాచలంకు ప్రత్యేక బస్సులు వేసినట్లు డిపో మేనేజర్ ఇనాయతుల్లా తెలియజేశారు. ఈ నెల 30వ తేది ఉదయం 10 గంటలకు సూపర్‌లగ్జరీ బస్సు బయలుదేరి కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి దర్శనం, అరుణాచలేశ్వర గిరి ప్రదక్షిణ, వేలూరు గోల్డెన్ టెంపుల్ చూపించడం జరుగుతుందని, ఆన్‌లైన్‌లో కూడా టికెట్‌లను బుక్ చేసుకోవచ్చున్నారు. సర్వీస్ నెంబర్ 94493 ప్రతి నెలా పౌర్ణమికి ప్రత్యేక బస్సు నడపడం జరుగతుందని, శ్రావణ మాసంలో ప్రతి శనివారం, మంగళవారం హనుమాన్ దర్శన స్పెషల్ బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలుకు 7382860486, 9959225857 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

## ఎమ్మెల్సీ దృష్టికి సమస్యలు

ఎమ్మెల్సీ కల్పలత రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కౌన్సిలర్ ఇస్మాయిల్, తాయిర్ వలి

**కదిరి, ఆగస్టు 27 ప్రభాతవార్త**

ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి దృష్టికి 22వ వార్డు కౌన్సిలర్ ఇస్మాయిల్ పలు సమస్యలను తీసుకెళ్లారు. మున్సిపాలిటీలోగల పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువగా ఉఆన్నరని, వారి నిష్పత్తికి అనుగుణంగా ఉపాధ్యాయులను నియమిచాలని, మున్సిపాల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే విధంగాచొరవ తీసుకోవాలన్నారు. అంతకు ముందు ఎమ్మెల్సీ కల్పలత రెడ్డికి కౌన్సిలర్ ఇస్మాయిల్, తాయిర్‌వలిలు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పల్లె

వధూవరులతో మాజీ మంత్రి పల్లె

**అమడగూరు, ఆగస్టు 27 ప్రభాతవార్త**

మండలంలోని కొట్టువారిపల్లి పంచాయతీ జవుకుల గ్రామంలో ఆదివారం జరిగిన ప్రీతి, కుళ్లాయప్పల వివాహానికి తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజకవర్గం ఇన్‌చార్జ్ పల్లె రఘునాథరెడ్డి హాజరై వారిని ఆశీర్వదించారు. వధువు పార్టీ సీనియర్ నాయకుని కుమార్తె కావడంతో ఆమె స్వగృహంలో జరుగుతున్న వివాహ రిసెప్షన్‌కు ముఖ్యఅతిథిగా హాజరై ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు కడపల కృష్ణారెడ్డి, రాజారెడ్డి, తెలుగుయువత కృష్ణారెడ్డి, కుమార్‌రెడ్డి, జవకుల ఆది, మండల మైనార్టీ అధ్యక్షులు రహంతుల్లా, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వజ్రఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం

మాట్లాడుతున్న వజ్రభాస్కర్‌రెడ్డి

**కదిరి, ఆగస్టు 27 ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఆదివారం వజ్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వజ్రఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిజెపి జిల్లా అధ్యక్షులు వజ్రభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఫౌండేషన్ ఆధ్వర య్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగగా 60వేలమంది పై చిలుకు ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో వజ్రఫౌండేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో మాజీ మంత్రి పామిడి శమంతకమణి


నూతన వధువరులతో శమంతకమణి, బలపనూరు అశోక్ తదితరులు

**శింగనమల, ఆగస్టు 27 ప్రభాతవార్త**

తలారి మీనాక్షి తలారి ఆదినారాయణ పుత్రిక గౌతమి వెడ్స్ నిఖీల్ వివాహమునకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పామిడి శమంతకమణి, శింగనమల నియోజకవర్గం సీనియర్ వైఎస్ఆర్‌సిపి నాయకులు బలపనూరు అశోక్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నా భూమి నాకు ఇప్పించండి...

బి.వెంకటరాముడు

**పుట్టపర్తిరూరల్,ఆగస్టు 27, ప్రభాతవార్త**

తనకు చెందవలసిన భూమిని ఇరువురు వ్యక్తులు కబ్జా చేశారని, వారి నుండి తన భూమిని తనకు ఇప్పించా లని ఓ వృద్ధుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. బాధితుడు అందించిన వివరాల మేరకు, సోమందేపల్లి మండలం మాగేచెరువు గ్రామానికి చెందిన లేట్ బాబయ్య కుమారుడు బి.వెంకటరాముడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే తన నాన్నమ్మ కురుబ బువ్వప్పగారి నాగమ్మ పేరిట మాగే చెరువు రెవెన్యూ గ్రామ పొంలో సర్వే నెంబర్ 202-5లో 0.25 సెంట్ల భూమి ఉందని, ఆ భూమిని అదే గ్రామానికి చెందిన ఇరువురు వ్యక్తులు కబ్జా చేసి, ఎటువంటి ఆధారాలు లేకున్నా సాగులోకి తెచ్చుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున సదరు వ్యక్తుల కబ్జా నుండి తన భూమి విడిపించి తనకు అప్పగించాలని ఆయన కోరారు. ఈ విషయమై ఎన్ని మార్లు స్పందనలో అర్జీలు సమర్పించిన ఫలితం లేకుండా పోయిందని ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని ఆయన కోరుతున్నారు.

04ATP27_04ATP27.qxd 27-08-2023 PM 10:31 Page 1



# సిబ్బంది తక్కువ..ఇబ్బందులెక్కువ..!

## ః సకాలంలో అందని మెరుగైన సేవలు - విద్యుత్తు వినియోగదారులకు తప్పని తిప్పలు

తాడిపత్రి,యాడికి, ఆగస్టు 27,ప్రభాతవార్తః యాడికి మండలంలోని విద్యుత్తు వినియోగదారులు అనధికార కోతలతోనూ, నిరంతర అంతరా యంతోనూ సతమతమవుతున్నారు. చినుకురాలినా..చెట్లు కదిలినా చీకటే అన్నట్లు ఇక్కడి పరిస్థితి తయారైంది. నిర్వహణ లోపాలు, సిబ్బంది కొరత, కాలం చెల్లిన విద్యుత్తు తీగలు, పరికరాలతో నాణ్యమైన విద్యుత్తు అందని ద్రాక్షగానే మారిందని వినియోగదారులు వాపోతున్నారు. విద్యుత్తు సరఫ రాలో అంతరాయం ఏర్పడితే ఎప్పుడొస్తుందో తెలిపే సిబ్బంది గాని, అధికా రులు గాని అందుబాటులో లేకుండా పోతున్నారని బోయరెడ్డిపల్లి, కుందన కోట, చింతలాయపల్లి తదితర గ్రామాల వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది కొరతపై ఉన్నతాధికారుల స్పందన శూన్యంగా మారిం దని, పనిభారం పెరిగి సకాలంలో సమస్యలు పరిష్కరించలేని పరిస్థితి ఏర్పడిందని సిబ్బంది గగ్గోలు పెడుతున్నారు. 8 మంది లైన్‌మెన్‌లు ఉన్న ప్పటికీ 7 మందిని సబ్‌స్టేషన్ల విధులకు కేటా యించడంతో మెరుగైన సేవలు అందించడం ఎలా సాధ్యమో ఉన్నతాధికారులకే తెలియాలనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.13,109 మంది గృహ విద్యుత్తు వినియో గదారులు, 93 మంది పరిశ్రమల వినియోగదారులు,1,375 వాణిజ్య సర్వీసు లు,4,060 వ్యవసాయ సర్వీసులు ఉన్న మండలంలో కేవలం ఒక లైన్ ఇన్‌స్పెక్టరు, ఒక లైన్‌మెన్, ఇద్దరు ఏఎల్ఎమ్‌లు 5 మంది జెఎల్ఎమ్ లు(సచివాలయ సిబ్బంది), ఇద్దరు పోల్‌టుపోల్ వంటి సిబ్బందితో మొత్తం 19,031 సర్వీలకు సేవలందించడం కష్టసాధ్యంగా మారిందనే విషయాన్ని ఉన్నతాధికారులు గ్రహించక పోవడం శోచనీయం. మండల కేంద్రమైన యాడికిలో సేవల ందించ డానికే కేవలం ఒక గ్రేడ్-2 జేఎల్ఎమ్‌ను కేటాయించడం గమనార్హం. వెయ్యి సర్వీ సులకు ఒక ఉద్యోగిని కేటా యించాలనే నిబంధన ప్రకారం కనీసం 19 మంది ఉండా ల్సిన చోట అరకొర సిబ్బందితోనే నెట్టుకురావాల్సి వస్తోంది. ఈ సమస్యలతో రైతులు, విని యోగదారులు చేపట్టే ఆందోళ నలతో విద్యుత్తు శాఖ అబాసు పాలవుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగిన సిబ్బందిని కేటాయించాలని మండల వ్యాప్త ప్రజలు కోరుతున్నారు.

ఈ అరకొర సిబ్బందితో తప్పని ఇబ్బందులు

# ఎస్సీలంటే ఎందుకంత అలుసు

## - స్మశాన స్థలాలనూ వదలని భూ కబ్జాదారులు - ఎస్సీల స్మశానవాటికల కబ్జాలపై ఎమ్మెల్యే స్పందించపోవటంలో అంతర్యమేమిటో - దిబ్బసానిపల్లి, కమ్మకొట్టాల ఎస్సీల స్మశానవాటిక స్థలాలను పరిశీలించిన పెరుమాళ్ళ స్వామీజీ

పామిడి, ఆగస్టు 27 ప్రభాతవార్త

వైసీపీ పాలకులారా ఎస్సీలంటే మీకెందుకు అంత అలుసు అని తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి స్వామీజీ ప్రశ్నించారు. గుంతకల్లు నియోజకవర్గ పరిదిలోని దిబ్బసానిపల్లి, కమ్మకొట్టాల ప్రాంతాల్లో కబ్జాలకు గురైన ఎస్సీల స్మశానవాటికలను ఆదివారం సాయంత్రం పరిశీలించిన సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి స్వామీజీ ప్రజాప్రతినిధులు, అధికారులు అనుసరిస్తున్న నిర్లక్ష్యవైఖరిపై మండిపడ్డారు. ప్రస్తుత నేపవ్యంలో మనిషి చనిపోతే పూడ్చటానికి ఆరడుల స్థలం కూడా లేకుండా భూకబ్జాదారులు స్మశానవాటికలను సైతం కబ్జాలకు పాల్పడుతున్న దౌర్భాగ్యపుస్థితి నెలకొందని కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ఒకే గుంతలో అనేకమందిని పూడ్చటమే అందుకు నిదర్శం అన్నారు. ప్రతిమనిషి చివరికి చేరేది కాటికే అని అలాంటి స్మశానవాటికలను ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి అనుచరులు ఆక్రమస్తున్నారని ఆరోపించారు. ఎక్కడికక్కడ తమ అనుచరులు స్మశానవాటికలను కబ్జాలకు పాల్పడుతున్నప్పటికీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి స్పందించకపోవటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విధంగా తయారైందన్నారు. అభివృద్ధి సంక్షేమం అంటూ ప్రగల్భాలు పలుకు తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డిలు ఎస్సీల స్మశానవాటికలను కబ్జా చేస్తున్న తమ అనుచరులకు వారించకుండా వారికి అండగా స్మశానవాటికల కబ్జాల ప్రోత్సహిస్తూ ఎస్సీలను మరింత అణచివేతకు గురిచేస్తున్నారని విమర్శించారు. టిడిపి అధికారం చేపట్టగానే ఎస్సీల స్మశానవాటికలు అన్యాక్రాంతం కాకుండా వాటిని పరిక్షిస్తూ స్మశానవాటికలు లేని గ్రామాల్లో స్థలాలను కేటాయించి వాటిలో సౌకర్యాలను కలి ప్పిస్తామని అయాగ్రామాల ఎస్సీలకు భరోసా ఇచ్చారు. అంతకుముందు దిబ్బసానిపల్లిలో స్మశానవాటిక లేదని పెరుమాళ్ళ స్వామీజీని గ్రామస్థులు సంప్రదించగా స్పందించిన ఆయన ఇదివరకూ రూ.2.40 లక్షల సొంత నిధులతో భూమిని కొనుగోలు చేసి స్మశానవాటిను ఏర్పాటు చేయటంపై హర్షం వ్యక్తం చేస్తూనే విషయాన్ని గుర్తు చేసుకున్న వారంతా స్మశాన వాటికను సందర్శించిన పెరు మాళ్ళ స్వామీజీని సనా మ్మనించారు. ఈకార్య క్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు సభ్యులు, ఆయాగ్రా మా ల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

స్మశానవాటిను సందర్శిస్తున్న పెరుమాళ్ళ జీవానందరెడ్డి స్వామీజీ.

# ప్రభుత్వ స్థలం..కబ్జాకు యత్నం..! - రూ. కోట్ల విలువైన 8 ఎకరాల భూమి పరాధీనం

యాడికి,తాడిపత్రి, ఆగస్టు27, ప్రభాతవార్తః యాడికి మండలంలోని ప్రభుత్వ భూములకు, స్థలాలకు రక్షణ లేకుండా పోతోంది. ఇప్పటికే కోట్ల విలువైన స్థలాలు, భూములు అన్యాక్రా ంతమైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమ వుతున్నారు. రాయలచెరువు పంచాయతీ పరిధిలోని రూ. కోట్ల విలువైన గ్రామ కంఠం స్థలాలు ఇప్పటికే కబ్జాదారుల వశమ య్యాయి. రాయలచెరువు సమీపంలో జాతీయ రహదారి పక్కన తూట్రాళ్ళపల్లి మజారాలోని సర్వే నంబరు 103లో ఉన్న విలువైన 13 ఎకరాల భూమిని పూర్వ తహసీల్దార్ కుమారస్వామి ఎన్నో ఒత్తిళ్లకు తలొగ్గి సొంత రెవెన్యూ అధికారులకే ఎదురు నిలిచి కాపాడారు. దీంతో ప్రస్తుతం 118 మంది పేదలకు 'నవర త్నాలు..పేదలందరికీ ఇళ్ళు పథక ం కింద ఇక్కడి 5 ఎకరాల్లో ఇళ్ల స్థలాలు ఇచ్చే సౌలభ్యం కుదిరిం ది. ఇలా ప్రభుత్వ స్థలాలు, భూములు అన్యాక్రాంతం కాకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం, భవిష్యత్తులో వాటిని తొలగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా అధికారులు చొరవ చూపితే తప్ప ప్రభుత్వ స్థలాలు భావి తరాలకు దక్కవని పలువురు పేర్కొంటు న్నారు. తాజాగా తాడిపత్రి రోడులోని రైల్వే వంతెన సమీపంలో ఉన్న తూట్రాళ్లపల్లి సర్వే నం. 113లో ఉన్న 8.21 ఎకరాల భూమి కూడా క్రమంగా పరాధీనమవుతోంది. జాతీయ రహదారి పక్కన కల్లెడుటే సాగుచేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించు కోకపోవడం విశేషం. ఇప్పటికైనా ఉన్న తాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రైల్వేలైను వద్ద సర్వే నం.113లోని విలువైన ప్రభుత్వభూమి

సాగుచేసి ఆక్రమించుకునే ప్రయత్నం

# నాడు అక్రమం..నేడు సక్రమమవుతాయా..!

## ః మూతపడిన పరిశ్రమలను తెరిపించుకునే ప్రయత్నం

తాడిపత్రి,ఆగస్టు27, ప్రభాతవార్తః తాడిపత్రి నియోజకవర్గంలోని రాయలచెరువులో రైలు మార్గం, జాతీయ రహదారి పక్కన ఉన్న కొన్ని పరిశ్రమలను కాలుష్య కారకాలుగా భావించిన కాలుష్య నియంత్రణ మండలి అధికారులు మూసివేసిన విషయం విదితమే. వీటి నిర్వహణ అక్రమమని సంబంధిత అధికా రులు నిర్ధారించి దాదాపు ఏడాది కిందట వీటికి విద్యుత్తు సరఫరా కూడా నిలిపివేయడం కూడా జరిగింది. అప్పటి నుంచి 12 పరిశ్రమలు మూతపడ్డాయి. ఈ సమస్యపై కొందరు కోర్టుకు వెళ్లినా సదరు పరిశ్రమల మూసివేతను నిలువరి ంచలేకపోయారు. అయితే ఇటీవల కొందరు జోనల్ అధికారులను, రాష్ట్రస్థాయి కాలుష్య నియంత్రణ మండలి అధికారులను కలసి తమ పరిశ్రమల నిర్వహణకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని కోరడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. నాడు వీటి నిర్వహణ అక్రమమని నిర్ధారించిన అధికారులను కాదని ఓ జోనల్ స్థాయి అధికారి, మరో రాష్ట్రస్థాయి అధికారి ఈ పరిశ్రమల నిర్వహణను పునరుద్ధరించడానికి పరోక్షంగా పావులు కదుపుతున్నట్లు, ఇందుకు భారీగా ముడుపులు ముట్టచెబుతున్నట్లు ఆరోప ణలు వినిపిస్తున్నాయి. ఈ పరిశ్రమల నిర్వహణ తీరును పరిశీలించడానికి వచ్చిన అధికారుల బృందంలో ఒకరు ఇక్కడ ప్రమాదానికి గురవడంతో పాటు అనారోగ్య సమస్య కారణంగా మృతి చెందడంతో నివేదిక సమర్పణ,పరిశ్రమల పునరుద్ధరణ మరోసారి ప్రశ్నార్థకంగా మారింది. నాడు అక్రమమని నిర్ధారించిన పరిశ్రమలు నేడు ఎలా సక్రమమవుతాయని స్థానికంగా చర్చ సాగుతోంది.

కాలుష్య సమస్యతో మూతపడిన పరిశ్రమలు

# గోవా గవర్నర్‌కు ఎస్‌పి ఘనస్వాగతం

పుట్టపర్తి, ఆగస్టు 27, ప్రభాతవార్త

గోవా గవర్నర్ శ్రీధరన్ పిళ్ళై సతీమేతంగా పుట్టపర్తికి విచ్చేశారు. ఆదివారం నాడు ప్రశాంతి నిలయం శాంతి భవన్ అతిథి గృహం వద్ద ఆయనకు జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి గవర్నర్ దంపతులకు స్వాగతం పలికి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా గవర్నర్ పోలీస్ వందనం స్వీకరించారు. గవర్నర్ భగవాన్ సత్యసాయి బాబా సన్నిధిలో జరిగే ఓనం వేడుకల్లో పాల్గొనేందుకు ఇక్కడికి విచ్చేసిన సందర్భంగా జిల్లా ఎస్‌పి ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎఎస్‌పి ఎన్. విష్ణు, పోలీస్ అధికారులు గవర్నర్‌కు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

గోవా గవర్నర్ శ్రీధరన్ పిళ్ళైకి పుష్పగుచ్చం అందజేస్తున్న ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

# తేనీటి విందులో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి

కదిరి,

ఆగస్టు 27 ప్రభాతవార్త

పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి ఏర్పాటు చేసిన తేనేటి విందులో ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి పాల్గొన్నారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్ర మంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కల్పలత రెడ్డితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పివి.సిద్దారెడ్డి

# ఎమ్మెల్యేను కలసిన కదిరి నరసింహస్వామి దేవాలయ ఇఓ

పుట్టపర్తి, ఆగస్టు 27, ప్రభాతవార్త

కదిరి లక్ష్మీనర సింహ స్వామి దేవాలయం ఎగ్జిక్యూ టివ్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పుట్టపర్తిలోని ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయం నందు ఆయనను కలసి శాలువతో సత్క రించి, స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఎంతో పవిత్రమైన శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవాలయం ఇఓగా తాను నియామకం కావడం పట్ల నరసింహారెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. స్వామి వారి ఆలయ నిర్వహణ బాధ్యత, భక్తాదులకు తగిన సేవలు అందించాలని ఎమ్మెల్యే సూచించారు.

పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని కలసిన ఇఓ శ్రీనివాసులు రెడ్డి

# చిన్ననాటి మిత్రులు కలయిక

## పాత జ్ఞాపకాలు నెమరేసుకున్నారు

55 ఏళ్ల తర్వాత కలిసిన చిన్న నాటి మిత్రులు

అనంతపురం, ఆగస్టు 27 ప్రభాతవార్త బ్యూరో

55 ఏళ్ల కిందట చదువుకున్న విద్యార్థులు అదే స్కూల్‌లో ఒక చోట చేరి పాత జ్ఞాపకాలు నెమరేసుకోవడం విశేషం. వయో వృద్ధులు తాము చదువుకున్న స్కూల్‌లో ఒక చోట చేరి ఆనందాన్ని పంచుకోవడం వారికే చెల్లు.. ఇది ఎక్కడో కాదు. అనం తపురం నగరంలోని కొత్తూరు ప్రభుత్వం బాయ్స్ హైస్కూ ల్ వేదిక అయింది. 1966, 67, 68 సంవత్సరాల్లో ప్రభుత్వ బాయ్స్ హై స్కూల్‌లో చదువుకున్న విద్యార్థులు అందరూ మళ్లీ కలుసుకోవడం విశేషం. అప్పట్లో ప్రభుత్వ మల్టీపర్పస్ హై స్కూల్‌గా ఆ స్కూల్ పిలవబడేదని తెలియ వచ్చి ంది. సిపిఐ, సిపిఐ, ఎంఎల్ రాష్ట్ర నేత సి.పెద్దన్న తన ఫేస్‌బుక్ అకౌంట్ ద్వారా తమ కలయికను తెలియజేశారు. చదువుకునే రోజుల్లో పరిస్థితులు, ఇప్పుడు పరిస్థితులు, విలువలు, చదువు తదతర విషయాల గురించి చర్చించుకున్నారు.

# గ్రామాలలో అభివృద్ధి శూన్యం-గడపగడప నిధులున్నా అభివృద్ధి జాడేది

## - అసంపూర్తిగా సచివాలయ భవనాలు

## - గ్రామాలలో చిన్నచిన్న పనులను చేయని ప్రజాప్రతినిధులు

బ్రహ్మసముద్రం ఆగస్టు 27 ప్రభాతవార్త.

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో అభివృద్ధి కార్య క్రమంలో భాగంగా గడపగడపకు వైసీపి కార్ యక్రమం ద్వారా ప్రతి ఇంటికి తిరిగి ప్రజల సమ స్యలు, గ్రామాలలో అభివృద్ధి చేయాల్సిన కార్యాక్రమాలను గుర్తించి ప్రతి పంచాయితీకి 20 లక్షలు మంజూరుచేసి గ్రామాభివృద్ధికి పాటుపడాలన్న సంకల్పంతో చేసిన కార్యక్ర మం ముగింపు సభను అట్టహాసంగా చేసిన ప్రజాప్రతినిధులు మాత్రం గ్రామా భివృ ద్ధికి విడుదల చేసిన నిధులను ఉపయోగించుకోకుండా గ్రామాలలో అభివృద్ధి తమకేమి పట్టనట్టు వ్యవహరి స్తున్నారన్న విమ ర్శలు ప్రజలనుండి వినిపిస్తున్నాయి దీనికి తోడు ప్రతి సచివాలయం పరిధిలో గ్రామసచి వాలయం, ఆర్‌బీకే,వెల్‌నెస్ సెంటర్ భవనాలు నిర్మిం చాలని ప్రభుత్వం ప్రవేశపెట్టి మూడు సంవత్సరాలు కావస్తున్నా ఒక్క టంటే ఒక్కటికూడా ప్రారంభానికి నోచుకోలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి .గ్రామ పచాయితీ అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో సర్పంచ్‌లు ఎంపిటీసీలుగా ఎంపికైన ప్రజాప్రతినిధులు నిధులులేక చిన్నచిన్న తాగునీటి సమస్యలు తీర్చలేక పేరుకే ప్రజాప్రతినిధులుగా చలామణి అవుతున్నారన్న విమర్శలు ప్రజల్లో భలంగా వినిపిస్తున్నాయి.మండలంలోని అజ్జయ్యదొడ్డి గ్రామంలో గత నెలరో జులుగా తాగునీటి పైప్‌లైన్ పగిలి నీరువృధాగా వెళ్తున్నా అధికా రులుగాని సర్పంచ్‌గాని కన్నెత్తి చూడటం లేదని ప్రజలు వాపోతున్నారు. తాగునీరు కలుశితం అవుతున్నా పట్టించుకోని ప్రజా ప్రతినిధులనా మనం ఎన్నుకొన్నదని ప్రజలు వాపోతున్నారు.మండల కేంద్రం లో ప్రభుత్వ భవనాలు అసంపూర్తిగావున్నా అధికారులకుగాని ప్రజాప్రతి నిధులకు గాని పట్టదా స్వయానా మంత్రిగారే మం డలకేంద్రంలో రైతు ఉత్పత్తిదారుల భవన నిర్మాణంకు శంకుస్థాపన చేసి కొన్ని నెలలు కావస్తున్నా భవన నిర్మాణం చేపట్టకుండా శంకుస్థాపనకే పరిమి తమయింది.గ్రామాలలో అభివృద్ధి చేయాలంటే నిధులు అవసరం నిధులు లేకుండా గ్రామాభివృద్ధి చేసేదిఎలా అని సర్పంచ్‌లు వాపోతున్నారు వేచిచూడాలి గ్రామాభివృద్ధికి భాటలు వేస్తారా..?

వేపులపర్తిలో కంపచెట్లు పెరిగిన సచివాలయ భవననిర్మాణం

అజ్జయ్యదొడ్డిలో తారురోడ్డు మధ్యలో పగిలిన తాగునీటి పైప్‌లైన్

# నగరంలో పలు వివాహాలకు హాజరైన మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

అనంతపురం అర్బన్,

ఆగస్టు 27 ప్రభాతవార్త

నగరంలో పలు వివాహాలకు అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి హాజరై వధువరులను ఆశీర్వదించారు. ఆదివారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ కుమార్తె వివాహానికి హాజరై వధువరులను ఆశీర్వదించారు. అలాగే ధర్మవరంలో తలారి నాగలక్ష్మి, నాగరాజు కుటుంబ వివాహానికి హాజరై వధువరులను ఆశీర్వదించారు. అనంతరం పొలి లేని ఫ్యామిలీ వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు. చివరగా నగర లోని శ్రీనగర్ కాలనీలో కమాల్ బాషా నూతన గృహప్రవేశ కార్యక్ర మంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అర్బన్ టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

వివిధ శుభకార్యాలలో వైకుంఠం ప్రభాకర్ చౌదరి

# టిడిపి విద్వేష రాజకీయాలను మేధావులు గమనించాలి

## - వైసీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మనోహర్‌రెడ్డి

అనంతపురం సిటీ, ఆగస్టు 27 ప్రభాతవార్త

రాష్ట్రంలో టీడీపీ చేస్తున్న విద్వేషపూరిత రాజకీయాలను రాష్ట్రంలోని మేధావులు, ప్రజాస్వామ్య వాదులు గమనించాలని వైసీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మనోహర్‌రెడ్డి సూచించారు. జిల్లా వైకాపా కార్యాలయంలో ఆయన ఆదివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం కోసం ప్రవేశ పెట్టే ప్రతి పథకాన్ని అడ్డుకునే ప్రయత్నం టీడీపీ చేసిందన్నారు. అందులో భాగంగానే ఒకే ఏడాదిలో 200లకుపైగా వ్యాజ్యా లు కోర్టుల్లో వేసి ప్రజా సంక్షేమ పథకాలను అడ్డుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు.

అయినప్పటికీ వాటన్నింటిని అధిగమించి రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పాలనను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తూ ప్రజా మన్ననలు చూరగొంటున్నారన్నారు. 14 ఏళ్లపాటు అధికారంలో ఉన్న చంద్రబాబునాయుడు తాను ఏం చేశానో చెప్పుకునేందుకు ఒక్క పథకం కూడా లేకపోవడం రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా మన్ననలు చూరగొంటున్నారని చూసి ఓర్వలేక పోతున్నారన్నారు. దీతంఓ రాష్ట్రంలో విద్వేష పూరిత రాజకీయ కుట్రలకు చంద్రబాబునాయుడు తెర తీశాంన్నారు. అందులో భాగంగా ఒకవైపు చంద్రబాబుతోపాటు మరోవైపు పవన్ కళ్యాణ్, నారాలోకేష్‌లు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తేలా కుట్రలకు తెరలేపు తున్నారన్నారు. బహిరంగ సభలలో విద్వే షపూరితంగా ప్రసంగాలు చేస్తూ సభ్యస మాజం తలదించు కునే భాషలు చంద్రబాబునాయుడు వాడుతు ండటం దురదృష్టకరమన్నారు. అంతే కాకుండా తాము అది కారంలోకి వస్తే తమకు ప్రస్తు తం అను కూలంగా పని చేయని అది.కారుల తాట తీస్తాం.. అది చేస్తాం.. ఇది చేస్తాం అంటూ బెదిరింపు దోరణిలో హెచ్చరికలు జారీ చేస్తూ ఆ అధికారులను లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో టీడీపీ, జనసేన నేతల వైఖరిని మేధావులంతా ఆలోచించాలని సూచించారు. లేకుటే భవిష్యత్తుకు ప్రమాద సూచికలు ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో టీడీపీ కుట్రలపై న్యాయ పోరాటం చేయడమే కాకుండా ప్రజలకు, మేధావులు, ప్రజా సంఘాల దృష్టికి తీసుకెళ్తామన్నారు. సమావేశంలో వైసీపీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు గాజుల ఉమాపతితోపాటు లీగల్ సెల్ రాష్ట్ర నేతలు నాగిరెడ్డి, హరినాథ్‌రెడ్డి, రాజశే ఖర్ యాదవ్, వెంకటరాముడుతోపాటు పలువురు లీగల్ సెల్ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మనోహర్‌రెడ్డి

# ఎన్‌సిటిఇ నిబంధనలు తప్పక పాటించాలి

## - రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు జరగాలి - ఫోర్టో (ఫోరం ఆఫ్ రిజిస్టర్డ్ టీచర్ ఆర్గనైజేషన్స్)

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 27 ప్రభాతవార్త

జూనియర్ లెక్చరర్ల పోస్టుల విషయంలో ఎన్‌సిటిఇ నిబంధనలు తప్పక పాటించాలి. రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు జరగాలని ఫోర్టో (ఫోరం ఆఫ్ రిజిస్టర్ టీచర్ ఆర్గనైజేషన్స్) అంతర్జాలంలో జరిగిన రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశంలో ప్రభుత్వానికి విజ ఒప్తి చేశారు. సమావేశంలో రాష్ట్ర చైర్మన్ కరణం హరికృష్ణ సెక్రెటరీ జనరల్ అంకాల కొండయ్య, మీడియా కన్వీనర్ గరికపాటి సురేష్ సంయుక్త కార్యదర్శిలు బలివాడ ధనుంజయ రావు ఎస్ పెద్దన్న బృందభాన్ డొలై, వెంకటరెడ్డి అధికార ప్రతినిధులు మాగంటి శ్రీనివాసరావు, బోసెల రమేష్, చల్లగుండ్ల శ్రీనివాసరావు, బాలన్న తదితరులు మాట్లాడుతూ.. కాంట్రాక్టు లెక్చరర్ల క్రమబద్ధీకరణ ఎన్‌సిటిఇ నిబంధనలకు వ్యతిరేకమని విశదీకరించారు. ఈ నిబంధనల ప్రకారు పిజితోపాటు బిఈడి ఉన్నవారే జూనియర్ లెక్చరర్ పోస్టుకు అర్హులని చెబుతోందన్నారు. అనేక తీర్పులలో నియామకాలకు పరీక్ష తప్పనిసరి అని తెలిపి ఉందన్నారు. 70 శాతం ఫీడర్ కేటగిరి వారికి పదోన్నతుల ద్వారా 30 శాతం రిక్రూట్‌మెంట్ ద్వారా నియమకాలు జరగాలని చెప్పారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పని సరి పాటించాలని రాజ్యాంగం స్పష్టంగా తెలుపుతోందని విశ్లేషించారు. కావున కాంట్రాక్టు లెక్చరర్ల క్రమబద్ధీకరణను ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అన్ని విభాగాల మాదిరి ఫీడర్ కేటగిరి అయిన ఉపాధ్యాయులకు డెబ్బై శాతం పదోన్నతుల ద్వారా జూనియర్ లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని విన్నవించారు. 30 శాతం రిక్రూట్ మెంట్ ద్వారా నియామకాలు జరపాలని కోరారు. ఈ సమావేశంలో ప్రేమనాథరెడ్డి, ధనుంజయరెడ్డి, కేశవరెడ్డి, ఆదిశేషయ్య, క్రిష్టప్ప, దొడ్డ ఉమామహేశ్వర్, చాటే హనుమాన్, దేవరాజులు, రాధిక, నీలోఫర్ జాన్; షర్లి, రాజా రామలింగస్వామి, పిడుగు శ్రీనివాసులు, దొక్కు శ్రీనివాసరావు, హుస్సేన్‌భాష, రమేష్ చౌదరి, దామోదర్‌రెడ్డి గురు మునికృష్ణ, అనిల్‌కుమార్, సిహెచ్ శ్రీనివాస్, జావిద్ అహ్మద్, ఆజాద్ బాషా, విశ్వనాథ్, చరుకూరి శ్రీనివాసరావు, రామచంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 80 శాతం సబ్సిడీతో ప్రత్యామ్నాయ పంటల విత్తనాల పంపిణీ

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఆగస్టు 27 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో తక్కువ వర్షపాతం నమోదు కావడంతో ప్రధాన పంట అయిన వేరుశనగ సాగు కేవలం 53 శాతం మాత్ర మే రైతులు సాగుచేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల సాగు కొరకు మార్గదర్శకాలు జారీ చేయడంతో 80 శాతం సబ్సిడీపై ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు పంపిణీకి వ్యవసాయశాఖ ముమ్మరకసరత్తు చేసింది. అలాగే 1218 క్వింటాళ్ల పెసలు, 11684 క్వింటాళ్ల ఉలవలు, 836 క్వింటాళ్ల అలసందలు, 516 క్వింటాళ్ల కొర్రలు జిల్లాకు కేటాయించారని వీటిని 80 శాతం సబ్సిడీతో రైతులకు అంచేస్తు న్నామని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ తెలిపారు. ఈ సీజన్‌లో ఎవరైతే పంటలు వేయలేదో ప్రత్యామ్నాయ పంటల సాగు చేసే ఆసక్తిగల రైతులు తమ పరి ధిలో వున్న రైతు భరోసా కేంద్రా ల్లోని సిబ్బందిని సంప్రదిం చాలన్నారు. ఇప్పటికే జిల్లాలో రైతు భరోసా కేంద్రాల్లో ప్రత్యా మ్నాయ పంటల విత్తనాలు అందుబాటులో వుంచామని పేర్కొన్నారు. ఉలవలు క్వింటా 8640, పెసలు 9200, కొర్రలు 5400, అలసందలు 94 00 రూపాయలతో రైతులకు అందిస్తున్నామని ఆమె తెలిపారు.

విత్తనాలను రైతులకు అందచేస్తున్న వ్యవసాయాధికారులు

# సత్యసాయి సన్నిధిలో ఘనంగా ఓనం వేడుకలు

సత్యసాయి సన్నిధిలో ఓనం వేడుకల దృశ్యమాలిక

పుట్టపర్తి, ఆగస్